# ప్రెస్ నోటు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పంట రుణమాఫీ పథకం - 2018 పై గౌరవ ఏపిసి &కార్యదర్శి,వ్యవసాయ శాఖ డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డి గారి అధ్యక్షతన బ్యాంకర్లు, NIC ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం తన కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో పంట రుణమాఫీ పథకం - 2018 క్రింద మొదటి విడతలో రైతు లోన్ ఖాతా నంబరుకు అర్హత కలిగిన Rs.25000/- వరకు సొమ్మును ఆన్లైన్ ద్వారా జమ చేయడం పై పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భముగా NIC వారు బ్యాంకర్లు పోర్టల్ లో పొందుపరిచిన రైతులయొక్క వివరాలను సమగ్రముగా అందించనందున రుణమాఫీ పథకం యొక్క ప్రయోజనము కల్పించడంలో జాప్యం జరుగుచున్నదని తెలిపారు . బ్యాంకర్లు రైతు యొక్క ఆధార్ నంబరు, బ్యాంకుల IFSC కోడ్, గ్రామము పేరు, మండల పేరు మరియు రుణమాఫీ పథకం క్రింద అర్హత మొత్తం సమాచారం పూర్తిగా అందించలేదన్నారు . ఈ విషయంలో, గౌరవ ఏపిసి &కార్యదర్శి,వ్యవసాయ శాఖ డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డి గారు వారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు మరియు ఈ సమాచారమును ఈ నెల 28 వరకు NIC వారికి అందించవలసినదిగా కోరారు.

పంట రుణమాఫీ పథకం - 2018 క్రింద మొదటి విడతలో Rs.25000/- వరకు బకాయి ఉన్న మొత్తము 5.83 లక్షల మందికి సంబంధించి Rs.1197.66/-కోట్లు గా అంచనా వేసి ఉన్నారు. కానీ TSCAB వారు దీర్ఘకాలిక అప్పులను కూడా పరిగణలోకి తీసుకొని ఉన్నారు, కావున ఈ బకాయి ఉన్న మొత్తము సంబంధించి ఇప్పుడు సుమారు Rs.790/-కోట్లు గా అంచనా వేయడమైనది .

పంట రుణమాఫీ పథకం - 2018 క్రింద రైతుల యొక్క ఆధార్ నంబరు మరియు సెల్ నంబరును సేకరించవలసినదిగా జిల్లాలలోని AEO లకు ఆదేశాలివ్వడం జరిగినది. AEO లు క్షేత్ర స్థాయిలో వివరాలను సేకరించి NIC వారి పోర్టల్ లో పొందుపరుస్తారు. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించారు

వ్యవసాయ శాఖ, తెలంగాణ